విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మోటివేషనల్ స్పీకర్ నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న అధికారులు, ఫౌండేషన్ సభ్యులు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 17 : విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని డీసీపీ అడ్మిన్ సీ రాజు పిలుపునిచ్చారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) సూచన మేరకు ఆలయ, ఇంపాక్ట్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ఓగార్డెన్‌లో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ఓరియేంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మెమోరీ టిప్స్, గోల్ సెట్టింగ్, టైమ్ మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు స్పీకర్ గంప నాగేశ్వర్ రావు అవగాహన కల్పించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వర్‌రావును సన్మానించారు. ఇందులో ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్ర, డీఈవో మాధవి, ఆలయ ఫౌండేషన్ సీఈవో తిట్ల రమేశ్ బాబు, సభ్యులు మిట్టపల్లి రాజేంద్రకుమార్, కీర్తి, నాగార్జున, పరికిపండ్ల రాము, మల్క రామస్వామి, మహేశ్ పటేల్, సతీశ్, అనిల్, దయానాథ్, శేఖర్ ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

కోల్‌సిటీ, ఆగస్టు 17: రామగుండంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. టీయూఎఫ్‌డీసీ నిధులు రూ.100 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులపై శనివారం సమీక్షించారు. అంతకుముందు రామగుండం బల్దియా ఆఫీసును సందర్శించారు. కార్పొరేషన్‌పై వస్తున్న ఆరోపణలపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో సమావేశమయ్యారు. రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి సంబంధించి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆదాయ వనరుల పెంపునకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. ఆస్తి పన్ను బకాయిలను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్, ఎస్.ఈ శివానంద్, ఈఈ రామణ్, ఆర్.ఐ రాజలింగం ఉన్నారు.

ప్రతి విద్యార్థిపై అవగాహన ఉండాలి

పెద్దపల్లి, ఆగస్టు17: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాల విద్యపై అంతర్గాం, పాలకుర్తి, రామగుండం మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో శనివారం సమీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఈవో డీ మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొప్పుల పర్యటన

ధర్మారం,ఆగస్టు17: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండలంలో శనివారం పర్యటించారు. శుభ కార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పరామర్శించారు. ఖానంపల్లికి చెందిన బీఆర్ఎస్‌వై మండల ప్రధాన కార్యదర్శి ఆరె రాజు సోదరి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రామయ్యపల్లిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కాల్వ నర్సింగం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి సోదరి మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. నర్సింగం కూతురు, కుమారుడి ఉన్నత విద్యకు పార్టీ పరంగా సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ధర్మారంలో పార్టీ సోషల్ మీడియా వారియర్ సల్వాజీ మాధవరావును పరామర్శించారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు ఆవుల శ్రీనివాస్,ఐత వెంకటస్వామి,నాగుల రాజేశం, మోతె కనకయ్య, మూల మల్లేశం, మార్క బాలయ్య,బాలసాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తోటి మిత్రుడికి సాయం

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 17: తోటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతుండగా బాల్య స్నేహితులు అండగా నిలిచారు. శనివారం రూ. 1,03,100లె అందజేసి అండగా నిలిచారు. 1986-87 రామగుండం జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి చదువుకున్న గుండు కనకయ్య క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డాడు. విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు చలించి తమ వతుగా రూ. 1,03,100 పోగుచేసి లింగాపూర్ లోని తమ స్నేహితుడికి చెక్కు అందజేశారు. ఇక్కడ బాల్య స్నేహితులు భాగ్యనగరం రాజబాబు, కందుల పోచం, రమేష్, సలీం, శ్రీనివాస్, అబ్దుల్ తఖీ, హఫీజ్, నరసింగరావు, జోసెఫ్, మల్లేష్, మెయినోద్దీన్, భూమేష్, రవీందర్, సత్యనారాయణ, గట్టయ్య, శ్రీనివాస్, సారయ్య, మొహమ్మద్, ఉప్పల్‌రావు, వెంకటేష్, శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

LAND FOR SALE

★6.5 Acres Agriculture Land for Sale at Uddemarri (V), Mudichintalapalli (M), Medchal-Malkajgiri Dist., 9 Kms. from Shamirpet to Keesara Main Rd., Clear Title, Brokers excuse. Ph: 9542421000, 9848016513.
NT-326630

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఓపీ బంద్‌పెట్టి రోడ్డెక్కిన వైద్యులు

- కోల్‌కతా హత్యాచార ఘటనపై ఆగ్రహం
- జిల్లావ్యాప్తంగా నిరసనల వెల్లువ

ఫర్టిలైజర్ సిటీ : నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

పెద్దపల్లి, ఆగస్టు17: కోల్‌కతా ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటనను నిరసిస్తూ వైద్యులు రోడెక్కారు. ఐఎంఏ పిలుపు మేరకు శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు ఓపీ సేవల్ బంద్ చేసి ఆందోళనలకు దిగారు. పెద్దపల్లిలోని కమాన్ నుంచి జెండా చౌరస్తా వరకు వైద్యులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ తీశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ ప్రణీత్ గౌడ్ డిమాండ్ చేశారు. వీరికి పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి సంఘీభావం తెలిపారు. ఇందులో వైద్యులు టీవీ రావు, మల్లేశం, విజయ, మమత, రాజేందర్, స్వరూప్ కిరణ్ గౌడ్, కిరణ్‌కుమార్ రెడ్డి, ఉదయ్, తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మాడూరి వినోద్‌కుమార్, శ్రీధర్, హరీష్, ప్రకాశ్, తాజొద్దీన్, ఠాకూర్ విజయ్‌సింగ్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 17: గోదావరిఖనిలో వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దవాఖాన నుంచి ప్లకార్డులతో ఖని చౌరస్తా మీదుగా మున్సిపల్ టీ జంక్షన్ వరకు ర్యాలీ తీశారు. మానవహారంగా ఏర్పడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ రామగుండం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అనిల్‌కుమార్ దామెర, బాధ్యులు క్యాస శ్రీనివాస్, మోహన్‌రావు, లక్ష్మీప్రసాద్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రాజు, శిరీష, దుర్గాప్రసాద్, తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నేతలు డాక్టర్ ఫరీద్, కార్యదర్శి రవివర్మ, సిమ్స్ జూడ ప్రెసిడెంట్ పీ ప్రశాంత్, డాక్టర్ అజయ్ ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన

ముత్తారం, ఆగస్టు 17: ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి అమరేందర్ రావు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. వైద్య సిబ్బంది గ్రేస్మని, ఎం శ్రీనివాస్, బొల్లం దీప్తి, లావణ్య, అనిల్ , పుష్పలత, కల్పన, రజిత ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 17: పెద్దపల్లిలో వైద్యులు, మెడికోలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ తీశారు. 'కామాంధుడికి ఉరేసరి..ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ కల్పించాలి.' అంటూ నినదిస్తూ ముందుకుసాగారు. ఇక్కడ ప్రభుత్వ దవాఖాన డీసీ హెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంవో రవీందర్, డాక్టర్లు సాయిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ సులోచన, హెడ్ నర్సులు పద్మ, భారతి, సరిత, వసంత ఉన్నారు.

జూలపల్లి, ఆగస్టు 17 : మండల కేంద్రంలో శనివారం 'న్యూ బ్రిలియంట్' ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శాంతి ర్యాలీ తీశారు. పాత బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి కొవ్వొత్తులు వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. ఇక్కడ హెడ్మాస్టర్ కొండ సత్యం ఉన్నారు.

అవే గుంతలు... తప్పని తిప్పలు...

- కలెక్టర్ ఆదేశించినా మారని కళ్యాణ్‌నగర్ రోడ్ల దుస్థితి

రోడ్డుపై నిలిచిన నీరు

కోల్‌సిటీ, ఆగస్టు 17: ఆ రోడ్డులో కారులో వెళ్తే అరగంట.. అదే కాలి నడకన వెళ్లొచ్చు. ఇదెక్కడ అంటే ఖని లోని ప్రధాన వ్యాపార కేంద్రమైన కళ్యాణ్‌నగర్..పాలకులు మారిన ఇక్కడి రోడ్ల దుస్థితి మాత్రం మారడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 6న ఖనిలో పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇదే కళ్యాణ్‌నగర్‌కు స్వయంగా వచ్చి రోడ్లను చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 9లోగా నగరంలో ఎక్కడా కూడా రోడ్లపై గుంతలు కనిపించవద్దని బల్దియా అధికారులకు హుకూం జారీ చేశారు. గడువు దాటి పది రోజులు కావస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు కళ్యాణ్‌నగర్‌లోని గుంతలను డస్ట్‌తో కంటితుడుపుగా పూడ్చారు. రెండు రోజులకే రోడ్లు మళ్లీ పూర్వస్థితికి వచ్చాయి. ఇక్కడి రోడ్లను బాగు చేయాలంటూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఆందోళనకు దిగిన ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కూడా పట్టించుకోవడం లేదు. ఆయన వైఖరిపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్‌నగర్, లక్ష్మీనగర్, మేదరబస్తీలలో రోడ్ల అభివృద్ధికి రూ.26 కోట్లు కేటాయించామని అధికారులు చెబుతున్నారు. కానీ, ఇప్పటివరకు పనుల్లో పురోగతి కనిపించడం లేదు. ప్రజాప్రతినిధులు తమకేమి పట్టనట్టు వ్యవహరించడం పట్ల నగర ప్రజలే కాదు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెయిన్ కోట్లు అందజేత

పెద్దపల్లి, ఆగస్టు17: స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్స్, డస్ట్ బిన్లను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి పంపిణీ చేశారు. కమిషనర్ ఆకుల వెంకటేశ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పులిపాక రాజు, రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన గడ్డర్ల పరిశీలన

ముత్తారం, ఆగస్టు 17: ఓడేడు మానేరు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టగా, కొద్ది నెలల క్రితం పది గడ్డర్లు కూలిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్యామల్, క్వాలిటీ కంట్రోల్ డీఈ హరిచందర్‌తోపాటు క్వాలిటీ కంట్రోల్ అధికారులు శనివారం కూలిపోయిన గడ్డర్లలను పరిశీలించారు. కూలిపోయిన గడ్డర్లను మిషన్లతో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయి అనే కోణంలో పరిశీలించి నివేదికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఈఈ శ్యామల్ మాట్లాడుతూ వంతెన నిర్మాణ పనుల్లో క్రాస్ గడ్డర్లు నిర్మాణం చేపట్టకపోవడంతోనే కూలిపోయాయన్నారు. పూర్తిస్థాయిలో నాణ్యత పరీక్షలు నిర్వహించి నాణ్యత లేని వాటిని తీసి, కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓడేడు వంతెన నిర్మాణ పనులు కొత్త ఏజెన్సీ వారితో త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలోనే కొత్త కాంట్రాక్టర్లతో పనులు ప్రారంభించి రెండు జిల్లాల వంతెన నిర్మాణ కలల సహకారం చేస్తామన్నారు. వారి వెంట క్వాలిటీ కంట్రోల్ ఏఈ రవి, ఆర్ అండ్ బీ డీఈ జాఫర్, ఏఈ జావిద్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం నిరాహారదీక్ష

దీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు సతీశ్

పాలకుర్తి, ఆగస్టు17: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ గ్రామపంచాయతీ భవనం నిర్మాణం జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై కాంగ్రెస్ నాయకుడు తువ్వ సతీష్‌యాదవ్ శనివారం నిరసన వ్యక్తం చేశాడు. ఈ మేరకు శనివారం నిరాహార దీక్ష చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరై, పనులు ప్రారంభించారు. కోర్టు వివాదంతో పనులను అర్ధంతరంగా నిలిపివేయించారు. గడిచిన ఏడాది కాలంగా కనీసం పంచాయతీ భవనం నిర్మాణం కోసం అధికారులు ఎమాత్రం శ్రద్ధచూపెట్టడం లేదని, గ్రామ కాంగ్రెస్ నాయకుడు తువ్వ సతీష్‌యాదవ్ నిరాహారదీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. తువ్వసతీష్ దీక్షకు పలువురు గ్రామస్తులు మద్దతుగా నిలిచారు.

ఆర్ఎంపీ అరెస్టు

ముత్తారం, ఆగస్టు 17: బాలిక మృతికి కారణమైన ఆర్ఎంపీని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రంగయ్యపల్లికి చెందిన సోమి శెట్టి నారాయణ తన కూతురు ప్రసన్నకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఖమ్మంపల్లికి ఆర్ఎంపీ బుద్ధ రమేశ్ ఇంజక్షన్ వేసి, సెలైన్ పెట్టాడు. అది వికటించి పరిస్థితి విషమించింది. ఈనెల 14 ప్రసన్న చనిపోయింది. తండ్రి నారాయణ ఆర్ఎంపీ రమేష్‌పై ఫిర్యాదు చేయగా శనివారం మంథని సీఐ బి. రాజు అరెస్టు చేశారు. ఇక్కడ ముత్తారం ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో తాగునీటికి అంతరాయం

జ్యోతినగర్, ఆగస్టు 17: పైపులైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న కారణంగా ఎన్టీపీసీ ఏరియాలో మరో రెండు రోజులు తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఎన్టీపీసీలోని కృష్ణనగర్, నర్రశాలపల్లి, మల్కాపూర్, న్యూపోరట్‌పల్లి, జంగాలపల్లి, తదితర ఏరియలో నల్లాల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం ఉంటుదని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

క్వార్టర్ల పిటిషన్‌పై దుష్ప్రచారం

గోదావరిఖని, ఆగస్టు 17: పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంత అభివృద్ధి ప్రణాళికలో తీసుకున్న సింగరేణి క్వార్టర్ల తొలగింపు ప్రక్రియపై సింగరేణి కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా జరిగిన తీర్పును సింగరేణి పక్షాన తీర్పు వచ్చినట్లుగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు క్వార్టర్ల పోరాట పక్ష బాధ్యులు తోట వేణు తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. హైకోర్టు కార్మికులకు క్వార్టర్లు కేటాయించాలని తహసీల్దార్‌ను పర్యవేక్షకుడిగా నియమించారు. క్వార్టర్లు నివాసయోగ్యంగా లేవని కార్మికులు విముఖత చూపించడం, తహసీల్దార్ సింగరేణికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా హైకోర్టులో న్యాయవాది ద్వార ఆరోపించారు.. హైకోర్టు గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జిని నియమించి క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని డబ్ల్యూపీ 18696 ద్వారా తీర్పును వెలువరించింది. కానీ సింగరేణి సంక్షేమ విభాగం కుట్రపూరితంగా ఏకపక్షంగా హైకోర్టు తీర్పు వచ్చిందని దుష్ప్రచారం చేయడం తగదన్నారు. నగర అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, రోడ్డు సైడ్ ఉన్న క్వార్టర్లు కూల్చివేయబడి అందుబాటులో ఉండగా రోడ్డు వెడల్పు పనులను ఎందుకు ప్రారంభించడం లేదని ఆరోపించారు. క్వార్టర్లు కూల్చిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రతిపాదనలకు ఎవరు ఆసక్తి చూడం లేదని, ఇప్పటికైనా సింగరేణి తన ప్రతిపాదనను విరమించుకోని కార్మిక పక్షపాతిగా వ్యవహరించాలన్నారు. ఇక్కడ పోచమల్లు శ్రీను, జెర్సన్ రాజు, వెంకటేష్, రవితేజ, సాగర్, పార్థసారథి, శ్రీనివాస్, జావిద్, పోతరాజు, భాస్కర్ ఉన్నారు.

జ్వర పీడితులకు ఉచితంగా ఓపీ

ధర్మారం,ఆగస్టు17: మండల కేంద్రంలోని మహాలక్ష్మీ ప్రైవేట్ దవాఖానలో జ్వర పీడితులకు ఉచితంగా ఓపీ పరీక్షలు నిర్వహిస్తామని దవాఖాన చైర్మన్ సిరిపురం సత్యనారాయణ తెలిపారు. వానాకాలం లో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ జ్వరాలతో వైద్య ఖర్చులు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ దవాఖానలో ప్రజలకు ఉచిత ఓపి సేవలు అందిస్తారని వివరించారు. బాధితులు దవాఖానకు వచ్చి పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు.

విద్యాసంస్థలో రక్షాబంధన్ వేడుకలు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 17 : పెద్దపల్లి ట్రినిటీ ప్రాథమిక పాఠశాల, గాయత్రీ విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి ఒకరికొకరు చిరుకానుకలు ఇచ్చి పుచ్చుకున్నారు. ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు విద్యార్థులతో 'నీవు నాకు రక్ష- నేను నీకు రక్ష-మనమిద్దరం దేశానికి రక్ష' అని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారం,ఆగస్టు17: సాయంపేట, కటికెనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం జాడి శ్రీనివాస్, మోతీలాల్ నాయక్‌తో పాటు సహ ఉపాధ్యాయులు కాట నరసయ్య, సుజాత పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కోల్‌సిటీ, ఆగస్టు 17: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రామగుండం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గోదావరిఖనికి వెంటనే తరలించాలని,అలాగే రామగుండం కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని, బల్దియాలోని పారిశుధ్య విభాగాన్ని ప్రక్షాళన చేయాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు మద్దెల దినేష్, ఏఐటీయూసీ నాయకుడు ఎంఏ గౌస్ కోరారు. ఈమేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షకు శనివారం వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు విచారణ చేపడుతున్నామనీ, త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రైస్ మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, ఆగస్టు17: భోజన్నపేట గ్రామంలోని త్రివేణి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ రైస్ మిల్లును ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం సందర్శించారు. కాలిపోయిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.ఎ

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

జూలపల్లి, ఆగస్టు 17 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేశవేని శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అ శ్రీనివాస్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ బడుగు ఈశ్వర్, నాయకులు మచ్చ యాదగిరి, కొమ్మ సతీశ్, రేశవేని సంపత్ ఉన్నారు.

రైతులకు అవగాహన

ముత్తారం, ఆగస్టు 17: కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి ఖిల్ల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ముత్తారంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలో శనివారం అవగామన సద స్సు నిర్వహించారు. రైతులకు ప్రధానమంత్రి కుసుమ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు కోసం సోలార్ పంపులను అమర్చు కోవాలన్నారు. దీని కోసం అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ , 30% పంట రుణాల కింద ఇస్తున్నారని కేవలం 10 శాతం వ్యయం రైతు లు చూసుకోవాలని తెలిపారు. ఇక్కడ రైతు ఉత్పత్తి దారుల సంస్థ సీఈవో శ్రీనివాస్, ప్రమోద్, సంస్థ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రైతు కూలీలకు పవర్ స్ప్రేయర్లు పంపిణీ

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 17: మండలంలోని కాట్నపల్లి గ్రామంలో రైతులు తమ పొలం పనుల కోసం పని చేసే రైతు కూలీలకు ఉపాధి అవకాశాల కోసం తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ శుక్రవారం డబుల్ బ్యాటరీ పవర్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి, ఉపాధి కల్పన, విద్యా, వైద్య, నిరుపేదల పెళ్లి కానుకలు ఇస్తూ ఎల్లప్పుడు మండలంలో అందరికి అందుబాటులో ఉంటాన్నారు. కార్యక్రమంలో రైతు కూలీలు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

ట్రినిటీలో శ్రావణోత్సవం

శ్రావణోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 17 : పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం శ్రావణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చీరకట్టులో ర్యాంప్ వాక్ చేశారు. తెలుగు సంస్కృతీసంప్రదాయాలపై వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

కాల్వశ్రీరాంపూర్,